



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 197

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

గురువారం 14 డిసెంబరు 2023


## పార్లమెంట్ నమూనాలో తెలంగాణ అసెంబ్లీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- శాసన సభ, శాసన మండలి ఒకేచోట ఉంటాయని వెల్లడి
- శాసన సభ, మండలి మినహా మరే ఇతర భవనాలు అసెంబ్లీ ప్రాంగణంలో ఉండవన్న రేవంత్ రెడ్డి
- రైల్వే గేట్‌కు ఆనుకొని ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచాలన్న ముఖ్యమంత్రి



**తెలంగాణ, కలంకౌంటర్ :** తెలంగాణ అసెంబ్లీ... పార్లమెంట్ నమూనాలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం అన్నారు. ఈ రోజు అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన నడుస్తూ మొత్తం పరిశీలించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి కేటీఆర్, అధికారులు తదితరులతో కలిసి అసెంబ్లీ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... శాసన సభ, శాసన మండలి ఒకేచోట ఉండేలా చూస్తామన్నారు. శాసనసభ, మండలి మినహా మరే ఇతర భవనాలు అసెంబ్లీ ప్రాంగణంలో ఉండవని స్పష్టం చేశారు. ఇప్పుడు ఇక్కడ ఉన్న చెట్లను తొలగించకుండా మరింత గ్రీనరీని పెంచవలసి ఉందన్నారు. అసెంబ్లీకి కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైల్వే గేట్‌కు ఆనుకొని ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచవలసి ఉందన్నారు. సభ్యులు ఉదయం పూట వాకింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు.

**ఢిల్లీలో తెలంగాణ భవన్..** తెలంగాణలో, ఢిల్లీలో తెలంగాణ ముద్రను చాటేలా మండలి, తెలంగాణ భవన్‌ల నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లీహాల్ ప్రాంగణంలో ప్రస్తుతం శాసన మండలి కొనసాగుతోంది. అదే ప్రాంగణంలో కొత్త భవనాన్ని నిర్మించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం యోచిస్తోంది. 2014లో విభజన అనంతరం రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకం వ్యవహారం పూర్తి కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో భవన నిర్మాణానికి ఎదురయ్యే అడ్డంకులు వంటి అంశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ఢిల్లీలో ఏపీ భవన్‌లో ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఢిల్లీలోని ఇండియా గేట్ సమీపంలోని అశోక రోడ్డులో రెండు భాగాలుగా 19 ఎకరాల విస్తీర్ణం ఏపీ భవన్ పరిధిలో ఉంది. పన్నెండు ఎకరాల్లో భవనాలు ఉన్నాయి. ఇందులో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు వేర్వేరుగా బోర్డులు ఏర్పాటు చేసుకున్నాయి. ఖాళీగా ఉన్న ఏడు ఎకరాల్లో తెలంగాణ భవన్‌ను నిర్మించాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం... అధికారులకు ప్రతిపాదనలు పంపించింది. శాసన సభ, మండలిలకు కొత్త భవనాలు నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఎర్రమంజిల్ నీటిపారుదల, రహదారుల భవన ప్రాంగణంలో నిర్మించేందుకు కేసీఆర్ శంకుస్థాపన కూడా చేశారు. అయితే ఇది హెరిటేజ్ జాబితాలో ఉండటంతో ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో జూబ్లీహాల్ ప్రాంగణంలో శాసన మండలికి కొత్త భవనాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. 2006 నుంచి ఇక్కడే మండలి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ భవనం నిర్మించాలంటే అనుమతులు, అడ్డంకులు తొలగించడం అవసరం. ఈ సమస్యలకు పరిష్కారానికి ప్రభుత్వం భావిస్తోంది.




## శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరైన సీఎం వైఎస్ జగన్



**తిరుపతి,కలంకౌంటర్ :** తాజ్ హోటల్‌లో జరిగిన వేడుకలో వధువు నిరీష, వరుడు సాగర్‌లకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్.




## లోక్‌సభలో కలకలం.. పబ్లిక్ గ్యాలరీ నుంచి సభలోకి దూకిన దుండగులు





**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** పార్లమెంట్ పై ఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు పూర్తయిన రోజే మరోసారి లోక్‌సభలో భద్రతా వైఫల్యం చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. బుధవారం లోక్‌సభలో ఇద్దరు దుండగులు గందరగోళం సృష్టించారు. ఓ వ్యక్తి పబ్లిక్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకగా మరో వ్యక్తి గ్యాలరీ నుంచి ఒక రకమైన పొగను వదిలి భయభ్రాంతులకు గురిచేశాడు. లోక్‌సభలోకి దూకిన వ్యక్తి ఎంపీలు కూర్చునే టేబుళ్లపైకి ఎక్కి 'నల్ల చట్టాలను బంద్ చేయాలి' అని నినాదాలు చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో అప్రమత్తమైన ఎంపీలు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. అనంతరం భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ ఘటనతో వెంటనే స్పీకర్ సభను వాయిదా వేశారు. జీరో అవర్‌లో బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్ము మాట్లాడుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మరోవైపు, అదే సమయంలో పార్లమెంట్ భవనం బయట ఇద్దరు వ్యక్తులు కూడా ఆందోళనకు యత్నించారు. పసుపు, ఎరుపు రంగుల పొగను వదిలారు. దీంతో వారిని భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఓ మహిళ కూడా ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎంపీలు స్పందిస్తూ పార్లమెంట్‌లో భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. "ఇద్దరు వ్యక్తులు గ్యాలరీ నుంచి వచ్చి పసుపు రంగు గ్యాస్‌ను వదిలారు. ఎంపీలు వెంటనే వారిని పట్టుకున్నారు. ఈ ఘటనతో కొత్త పార్లమెంట్ భవనంలో భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి" అని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సరిగ్గా 22 ఏళ్ల క్రితం ఇదే రోజున పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. 2001 డిసెంబరు 13న లష్కరే తొయిబా, జైషే మహ్మద్ ముఠాలకు చెందిన ఉగ్రవాదులు పార్లమెంట్ ప్రాంగణంలోకి చొచ్చుకొచ్చి కాల్పులు జరిపారు. ఈ ఘటనతో దేశం ఉలిక్కిపడింది. ఈ దాడిలో 9 మంది అమరులయ్యారు. వీరిలో ఆరుగురు ఢిల్లీ పోలీసులు కాగా ఇద్దరు పార్లమెంట్ సెక్యూరిటీ సిబ్బంది, ఒక తోటమాలి ప్రాణాలు కోల్పోయారు. తక్షణమే స్పందించిన భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి ముష్కరులను హతమార్చారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రజా భవన్ కేటాయింపు

- ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చిన కొత్త ప్రభుత్వం
- ఇక మల్లు భట్టి అధికారిక నివాసం
- ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కోసం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ పరిశీలన

**తెలంగాణ, కలంకౌంటర్ :** ప్రజాభవన్... ఇక నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా ఉండనుంది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రగతి భవన్‌ను మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా మార్చారు. ఇదే భవనంలో ప్రభుత్వం ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తోంది. ఇది ప్రజా భవన్‌గా మారిన తర్వాత చాలాకాలంగా ఇక్కడ ఉన్న ఇనుప కంచెను తొలగించారు. ఇప్పుడు ఈ భవనాన్ని మల్లు భట్టికి అధికారిక నివాసంగా కేటాయించారు. మరోవైపు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కోసం ప్రత్యామ్నాయ భవనాన్ని అన్వేషిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనం సువిశాల స్థలంలో ఉంది. ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉండటంతో పాటు భద్రతాపరంగా అనుకూలంగా ఉంది. వాహనాల పార్కింగ్‌కూ అనుకూలంగా ఉంది. దీంతో ఇక్కడే ఉండాలని చాలామంది సీఎం రేవంత్ రెడ్డికి సూచించారని చెబుతున్నారు.

# వైఎస్ఆర్సిపి ఏపీ యువజన విభాగ కార్యదర్శిగా అద్దేపల్లి పురుషోత్తం నియామకం



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ వైఎస్ఆర్సిపి నాయకులు అద్దేపల్లి పురుషోత్తం ఆంధ్రప్రదేశ్ వైసీపీ యువజన విభాగ కార్యదర్శిగా నియమితులయ్యారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పురుషోత్తంను గుడివాడ నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు అభినందించారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మరియు తన పేరు సిఫార్సు చేసిన గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికు పురుషోత్తం ధన్యవాదాలు తెలియజేశారు. సిద్ధార్థ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో, ఎమ్మెల్యే కొడాలి నాని నాయకత్వంలో గుడివాడలో వైసిపి ఉన్నతికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పురుషోత్తం అన్నారు. ఎన్నికలవేళ రాష్ట్ర కమిటీ లో పురుషోత్తంను తీసుకోవడంతో ఆయన అభిమానులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బండి చేయూత



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ 10,000 వేల రూపాయలు నగదును వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని 32 డివిజన్ చింతగుంటపాలెం గుండు పల్లి వారి వీధిలో అద్దె ఇంట్లో నివాసముంటున్న బత్తుల నాగలక్ష్మి ఇటీవల ప్రమాదంలో గాయపడి మెదడుకు రక్తస్రావం అవడంతో డాక్టర్లు శస్త్ర చికిత్స చేయాలని సూచించారని అన్నారు. 32 డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ గుణం వాసు తమ దృష్టికి తీసుకు వచ్చారని జనసైనికుల సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని తండ్రి లేకపోవడం లితల్లి ఆసుపత్రి పాలు కావడం దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితురాలి కొడుకుకు స్వచ్ఛంద సంస్థలు మానవతావాదులు స్పందించి ఆదుకోవాలని గుండుపల్లి వారి వీధి నివాస ప్రజలు తమవంతు సహాయం అందించి బాధితురాలి కుటుంబానికి అండగా ఉండటం అభినందనీయమని బండి రామకృష్ణ తెలిపారు ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, జిల్లాఉపాధ్యక్షుడువంపుగడవలచౌదరి, డివిజన్ ఇన్చార్జిలు నాయకులు . కొండ మేస్త్రి, పినిశెట్టి వేణు,ఉడుముల బుజ్జి, ఈవనమ ణిబాబు హేమశ్రీ,కొల్లపల్లిగణేశ్,బిరం సుదర్శన్, మంత్రి పృధ్వి,శాయన శివ,జలీల్ తిరుమలశెట్టి రాజు, సోమేశ్, తోట రాజేష్ జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు

# రైతుల కోసం కిసాన్ మోర్చా ధర్నా



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తుఫాన్ భాదితుల్ని ఆదుకోవాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

# అడపా బాబ్జి విగ్రహం ఏర్పాటు కోసం వినతి



**గుడివాడ,కలంకౌంటర్ :** తుది శ్వాస వరకు ప్రజల కోసం సేవ చేసిన దివంగత అడపా బాబ్జి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేసిన అడపా ట్రస్టు సభ్యులు

# తిరుమలకు గోవింద స్వాములు పాదయాత్ర



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నుండి తిరుమల కు పాదయాత్ర చేస్తూ బుధవారం గోవింద మాలధారణ స్వాములు బయలుదేరారు. అంతకుముందు శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చక స్వామి కిషోర్ స్వామి గోవింద స్వాములకు ఇరుముడి కట్టారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో గోవింద గురు స్వామి అలవల మాధవ,మాల ధారణ స్వాముల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు అపార నష్టం కలిగింది

● రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం జగన్ మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటట్లేదని రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఘంటసాల మండలం పూషడంలో మొలకెత్తిన వరి పంటను బుద్ధప్రసాద్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు పరిశీలించి రైతుల ఆవేదన విన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు అపార నష్టం కలిగిందని, ఈ ప్రభుత్వం బీమనది ఛానల్ మురుగు డ్రైనేజీలో తూటికాడ, గుర్రపుడెక్క సకాలంలో తొలగించలేదన్నారు. ఫలితంగా ఈ గ్రామంలో 600 ఎకరాల్లో వరి పంట దారుణంగా మొలకలు వచ్చి పంట దేనికి పనికిరాకుండా పోయిందన్నారు. బీమనది డ్రైనేజీకి రూ.12లక్షలు నిధులు కేటాయించినా పనులు జరగలేదన్నారు. తుఫాన్ ముందు సకాలంలో స్పందించి ముంపు నివారణకు చర్యలు తీసుకుంటే అపార నష్టం తగ్గేదన్నారు. ఈ ప్రాంత రైతులకు కలిగిన నష్టానికి ప్రకృతి కారణం కాదని, పాలకుల నిర్లక్ష్యమే ఈ నష్టానికి కారణమన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నియోజకవర్గంలో ఒకట్రెండు డ్రైనేజీల దగ్గర ఫోటోలు దిగి మొత్తం పరిష్కారం చేసినట్లు ప్రచారం చేసుకున్నారని, కాని ఆయనకు పూషడం గ్రామ రైతుల సమస్యలు ఎమ్మెల్యేకు పట్టవా అని ప్రశ్నించారు. డ్రైనేజీ శాఖ అధికారులు ఎమ్మెల్యే చెప్పిన పనులే చేస్తారా? ఎక్కడ డ్రైనేజీ సమస్య ఉందో గుర్తించి సమస్య పరిష్కారం చేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అని ప్రశ్నించారు. డ్రైనేజీ పనులు తీసుకున్న కాంట్రాక్టరుతో పనులు చేయించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అత్యధిక నష్టం కలిగిందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి రైతులను నట్టేట ముంచేశారన్నారు. తక్షణమే సీఎం జగన్ రైతులకు ఏ సహాయం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు పంటల బీమా ఈ ఏడాది రైతులకు వర్తిస్తుందా లేదా ప్రకటించాలని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో రైతులకు బీమా పరిహారం దక్కిన దాఖలాలు లేవన్నారు. కృష్ణాజిల్లా కలెక్టర్ ఇప్పటివరకు మిచౌంగ్ పంట నష్టం పరిశీలించలేదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ పంట నష్టం పరిశీలించాలని, ఈ పూషడం గ్రామ రైతులను పరామర్శించి, ప్రభుత్వ సహాయంపై స్పష్టత ఇచ్చి ఆదుకుంటామనే భరోసా ఇవ్వాలని కోరారు. తక్షణమే రైతులకు తదుపరి పంటకు ఇన్ పుట్స్ మొత్తం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పది ఎకరాలు సాగు చేసిన కౌలు రైతు గల్లా వెంకటేశ్వరరావు, 16 ఎకరాలు సాగు చేసిన పీ.సాంబ శివరావు, ఏడెకరాలు సాగు చేసిన అంకం నాంచారయ్య తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంట పూర్తిగా నాశనం అయిపోయిందని కోత కోసినా ప్రయోజనం లేదన్నారు. వరి పంట మొత్తం దున్నేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, జనసేన సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్పొరేషన్లు సాంకేతికను అందిపుచ్చుకోవాలి

● రైతులోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యాచరణ చేపట్టాలి

● 14 కార్పొరేషన్ల ఉన్నతాధికారులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ప్రపంచంవ్యాప్తంగా వస్తున్న మార్పులను అనుగుణంగా ప్రస్తుత పోటీని తట్టుకునేలా సాంకేతికతను అందిపుచ్చుకుని అన్నదాతలకు ఉపయోగపడేలా కార్పొరేషన్లు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖలపై మూడో రోజూ తుమ్మల సమీక్ష నిర్వహించారు. బుధవారం సమావేశంలో వ్యవసాయ 14 కార్పొరేషన్లకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. టీఎస్ ఆయిల్ ఫెడ్, టీఎస్ ఆగ్రో, మార్క్ ఫెడ్, టీఎస్ డీసీ, టీఎస్ ఎస్ ఓసీఏ, ట్రైబ్స్, హాకా, తదితర కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. కార్పొరేషన్లు విజయవంతంగా రైతులకు సేవలు అందించేందుకు అవసరమైన పద్దతులను అవలంభించాలన్నారు. పంటల సాగులో ఇతర దేశాలు అనుసరిస్తున్న అత్యాధునిక విధానాలను మనం అలవరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి అత్యాధునిక పద్ధతులను అందిపుచ్చుకుని రైతులకు లబ్ధిచేకూర్చేలా పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్లు కేవలం వ్యాపార దృక్పథంతోనే పనిచేయవద్దని రైతులకు ఉపయోగపడేలా విధానాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పాత పద్దతులకు స్వస్తిపలికి సరికొత్త విధానాలతో రైతులోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యాచరణ చేపట్టేలా కార్పొరేషన్లు పనిచేయాలన్నారు. ప్రతీ కార్పొరేషన్ సరికొత్త సాంకేతికను అందిపుచ్చుకుని సమర్థంగా పనిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని వాటిని సక్రమమైన పద్దతుల్లో అమలు పరిచేలా కార్పొరేషన్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ దిశగా ఇప్పటి వరకు కార్పొరేషన్లు చేసిన కృషి ఏంటో పూర్తి నివేదిక సమర్పించాలని ఆయా కార్పొరేషన్ల అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశించారు. రైతులకు నష్టం జరిగే ఎటువంటి విధానాలకైనా వెంటనే స్వస్తిపలకాలని సూచించారు. ప్రైవేటు కంపెనీలకు లబ్ధిచేకూర్చే యంత్రాలు, ఎరువులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించొద్దన్నారు. అన్నిరకాల కార్పొరేషన్ల అభివృద్ధికి వెంటనే ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చే ఐదేళ్ల కు అవసరమయ్యేలా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా, రైతులు సంతోషంగా ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యానశాఖ భూములను వెంటనే శాఖపరంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. అన్ని కార్పొరేషన్ల ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. త్వరలోనే కార్పొరేషన్ల పనితీరుపై మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

# తొంబై తొమ్మిది శాతానికి పైగా హామీలు అమలు...

## జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్

● గడప వద్దకే సంక్షేమం... పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ ● అవినీతి లేదు.. అర్హతే ప్రామాణికం.. బి సి సెల్ జిల్లా అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు ● విద్య, వైద్య రంగంలో సువర్ణాధ్యాయం.. కన్వీనర్ రావులకొల్లు బ్రహ్మానందం




**కందుకూరు,కలంకౌంటర్ :** మేనిఫెస్టో లోని తొంబై తొమ్మిది శాతానికి పైగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం, మేనిఫెస్టోలో చెప్పినవన్నీ చేశామని ప్రతి ఇంటికి వెళ్ళి ధైర్యంగా చెబుతున్న పార్టీ ఏదైనా వుంటే అది వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం అని నిజాయితీగా సంక్షేమాన్ని అందిస్తున్న ఒక నాయకుడిగా జగనన్న నిబద్ధతకు ఇంత కన్నా కొలమానం వుంటుందా అని జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ అన్నారు స్థానిక ఐ యస్ రావు నగర్ సచివాలయం వద్ద జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జగనన్న అన్ని రంగాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న తీరు ప్రశంసనీయం అని అన్నారు. ఈ సభకు మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి అని అన్నారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ప్రతి ఒక్కరి గడప వద్దకే సంక్షేమం తెచ్చిన మహనీయుడు జగన్మోహన్ రెడ్డి కందుకూరు పట్టణంలో శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు ద్వారా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారు అని అన్నారు. అవినీతికి తావు లేకుండా డిబిటి నాన్ డిబిటి నాడు నేడు రోడ్లు డ్రైనేజీ కాలువలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి 2024 లో జగన్మోహన్ రెడ్డి మహిధర్ రెడ్డి గారి నాయకత్వంను బలపర్చాలని కోరారు. జనార్దన స్వామి ఆలయం ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం మాట్లాడుతూ విద్యా వైద్య రంగంలో సువర్ణాధ్యాయం జగన్మోహనుడు మొదలు పెట్టాడు అని అన్నారు సచివాలయం లో సంక్షేమం కోసం ప్రభుత్వం డిబిటి నాన్ డిబిటి ద్వారా అందించిన లబ్దిని ప్రదర్శించే డిస్ప్లే బోర్డు ను ఇన్ స్టాల్ చేయడం జరిగింది. స్థానిక సచివాలయం పరిధిలో ఉన్న అరవై అడుగుల రోడ్డు నందు జెండా ఆవిష్కరణ చేశారు క్లస్టర్ 10 లో డోర్ టు డోర్ సందర్శించి ప్రజాతీర్పు సేకరించారు ఈకార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నేతలు గణేషం గంగిరెడ్డి, పాశం కొండయ్య ,జాజుల లావణ్య ,షేక్ పక్రుద్దీన్ ఆలీ అహ్మద్, షేక్ హమీద్ ,షేక్ రహీం, షేక్ రిజ్వాన్, కందుకూరి శ్రీనివాస దీక్షితులు, మల్లిబోయిన శివకృష్ణ యాదవ్, బిరుదులు సంధ్యారాణి, చదలవాడ కామాక్షి, డి.ఆదిలక్ష్మి,తలపనేని గోపి ,షేక్ మస్తాన్ వలీ ,జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు, జాజుల లింగయ్య ,ఆలూరి సుందరరావు కన్వీనర్లు బక్కమంతుల అశోక్, జాజుల సాయి లక్ష్మి ,ఏకాంబరం విశ్వనాథ్, ఏకాంబరం ప్రభాకర్, వాకారాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# 6 వ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలోని 6వ వార్డు కోటకట్ట మసీదు ప్రాంతంలో, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం నిర్వహించారు. ఆ ప్రాంతంలోని ముస్లింలంతా నాగేశ్వరరావు గారికి ఘనస్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో ఉన్న సమస్యలను ప్రజలు నాగేశ్వరరావుకు వివరించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలందరికీ స్థలాలు కేటాయించి, ఇల్లు కట్టించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. అలాగే అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, వార్డు నాయకులు , చిలకపాటి మధు బాబు, షేక్ రఫీ, వడ్డెళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, పొడపాటి మహేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరిస్తాం

● ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చకుండా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎలా చేస్తారని ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. అంగన్‌వాడీల న్యాయపోరాటానికి టీడీపీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. "అంగన్‌వాడీపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఎందుకంత కక్ష? టీడీపీ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరిస్తామని అచ్చెన్న హామీ ఇచ్చారు. మరోవైపు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె రెండో రోజూ కొనసాగుతోంది. తమ డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉద్ధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రెండో రోజు చేరిన అంగన్వాడీల నిరవధిక సమ్మె



**కందుకూరు,కలంకౌంటర్ :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ కందుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులు ఆర్ సరస్వతి, ప్రభావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు యుటిఎఫ్ నాయకత్వం సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరావు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యల కోసం చేస్తున్న పోరాటానికి యుటిఎఫ్ అండగా ఉంటామని అంగన్వాడీలందరూ ఐక్యంగా నిలబడాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్ష వహించిన ఆర్ సరస్వతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పై పని భారం పెంచిందని పేర్కొన్నారు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు అని అన్నారు చాలీచాలని వేతనాలతో అంగన్వాడీలు పనిచేస్తున్నారని తెలంగాణలో అంగన్వాడీలకు 13500 ఇస్తుంటే మన రాష్ట్రంలో 11500 ఇస్తున్నారని మేము అధికారంలోకి వస్తే తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతామని గతంలో హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని ఉల్లంఘించారని తెలిపారు మా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరవధికంగా సమ్మెలో పాల్గొంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర నాయకులు ఏ అనురాధ సిఐటియు కందుకూరు ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు ఎస్సీ గౌస్ సిఐటియు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి గారు కందుకూరు పట్టణ అంగన్వాడీలు అనూష దివ్యశ్రీ ప్రాజెక్టు కార్యదర్శి ఎస్.కె రహమతున్నిసా వివి పాలెం మండల నాయకులు ఎం జయలక్ష్మి ఏ అరుణ పి భారతి ఎస్ సంపూర్ణ జ్యోతి అనురాధ రాధ మల్లిక చెంచులక్ష్మి హెల్పర్లు దివ్యభారతి సుభాషిని మస్తానమ్మ శశి కేశవ కుమారి తదితరులు పాల్గొన్నారు

# మీ ఆదరాభిమానాలకు ధన్యవాదములు - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** మానుగుంట కుటుంబంపై నియోజకవర్గ ప్రజలు విశేషమైన ఆదరాభిమానాలను చూపుతున్నందుకు తమ కుటుంబ సభ్యులందరు ధన్యవాదములు తెల్పుతున్నారని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. బుధవారం తన తండ్రి స్వర్గీయ ఆదినారాయణ రెడ్డి 35వ వర్ధంతి సందర్భంగా, వేలాది మంది అభిమానులు తమ స్వగ్రామానికి విచ్చేసి, తన తండ్రి ఆదినారాయణ రెడ్డి మీద ఉన్న అభిమానంతో ఆయన విగ్రహానికి ప్రేమతో, నివాళులర్పించడం నిజంగా మా తండ్రి యొక్క కార్య దక్షతకు, ప్రేమాభిమానాలకు ఇది నిదర్శనమని అన్నారు. తన తండ్రి వర్ధంతిని నిరాడంబరంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వర్గీయ ఆదినారాయణ రెడ్డి మృతి చెంది మూడున్నర దశాబ్దం దాటిన, ఆయనపై అభిమానాన్ని చూపుతున్న అశేష ప్రజానీకానికి, వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసి తన తండ్రి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన తమ కుటుంబ శ్రేయోభిలాషులకు, ఆత్మీయులకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



ఇరుముడి కార్యక్రమం లో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ
వివిధ దేవాలయాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు
-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో మేయర్



**మచిలీపట్నం, కలంకౌంటర్** : స్థానిక 46 వ డివిజన్ లో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పాల్గొన్న మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, వైసీపీ నాయకులు షేక్ సలార్ దాదా, లంకా సూరిబాబు, పల్లి శేఖర్, గూడవల్లి నాగరాజు తదితరులు.



# బాలుర వసతి గృహానికి 10 వేలు విరాళం అందించిన లంకిశెట్టి



**మచిలీపట్నం,కలంకౌంటర్** : స్థానిక నోబుల్ కాలనీ లో ఉన్న కెవిన్ హెఫ్ బాలుర హాస్టల్ లో బాలురకు క్రిస్మస్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాల నిమిత్తం 10 వేల రూపాయల విరాళం అందించారు. మైత్రీ ఫౌండేషన్ ద్వారా బాలుర వసతి గృహం అవసరాలు తెలుసుకున్న ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ఈరోజు ఆయన స్వగృహంలో హాస్టల్ వార్డెన్ ప్రసాద్ కి నగదు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణుకుమార్, సభ్యులు అనిల్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవరోజు అంగన్వాడీల సమ్మె



కొండపి,**కలంకౌంటర్** :ఎమ్మార్వో ఆఫీస్ నందు రెండవ రోజు నిరసనకు దిగిన అంగన్వాడీ టీచర్లు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలంటూ అంగన్వాడి టీచర్ల పిల్లలకు అమ్మవడి వర్తించేలా అంగన్వాడి సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్ లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండవ రోజు జరిగిన నిరసన కార్యక్రమానికి చంటి బిడ్డతో హాజరైన అంగన్వాడీ టీచర్.

## యువగళం పాదయాత్రలో వెనిగండ్ల రాము



**గుడివాడ,కలంకౌంటర్** : గుడివాడ తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. పాయకారావు పేట నియోజికవర్గం నక్కపల్లి గ్రామంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 221వ రోజు కొనసాగుతుంది. ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు యువ నాయకుడు నారా లోకేష్ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు.


# వేద బ్రహ్మకు భాష్పాంజలి



**కీ॥శే॥ బ్రహ్మశ్రీ మానేపల్లి పాపాచార్యులు గారు**
సిద్ధాంతి, పామర్రు

పురోహిత విశారద, లగ్న నిశ్చయ బ్రహ్మ
సువర్ణమకరకుండల సన్మానితులు,
మరియు సువర్ణ ఘంటా కంకణ సన్మానితులు,
వేదాంత పురోహిత రత్న
సువర్ణ యజ్ఞోపవీత సన్మానితులు

పెద్దలు, పూజ్యులు, దైవజ్ఞులు పూజ్యశ్రీ బ్రహ్మశ్రీ
"మానేపల్లి పాపాచార్యులు" గారు
మా బొండాడ వారి కుటుంబాన్ని ఎల్లవేళలా ఆశీర్వదిస్తూ...
మా తండ్రిగారైన కీ॥శే॥ "బొండాడ రామకృష్ణ" గారిని
బావగారు, బావగారు అని ఎంతో ఆప్యాయంగా పిలుస్తూ, పలకరిస్తూ
మా ఇంటి లో శుభ, అశుభ కార్యక్రమాలను జయప్రదంగా చేయిస్తూ
వారి నిర్మలమైన ముఖ తేజస్సుతో, వర్చస్సుతో అందరిని ఆకర్షిస్తూ
వారి గంభీరమైన కంఠస్వరంతో వేదమంత్రోచ్ఛరణ తో దీవిస్తూ
వారు ఎంతో మంది శిష్యులకు ఓ తండ్రిలా వేద విద్యలను
నేర్పిస్తూ, ప్రోత్సహిస్తూ వారికి దశ, దిశ నిర్దేశిస్తూ
అన్నిరకాల సహాయ సహకారాలను, చేయూతను అందిస్తూ
"అలసిసోయి" పవిత్రమైన కార్తీక సోమవారం పర్వదినాన
పరమేశ్వరునిలో "లీనమయి" న వారి ఆత్మకు శాంతిని,
ప్రశాంతిని ప్రసాదించమని కన్నీటితో ప్రార్థిస్తూ...

**శోకతప్త హృదయాలతో :**

| | |
|---|---|
| బొండాడ విక్రమ్‌శ్రీ<br>" " శారద | బొండాడ రామశ్రీ<br>" " శ్రీ కనకవల్లి కుమారి |
| బొండాడ రామకృష్ణ (U.S.A)<br>" " రవికృష్ణ | బొండాడ సంయుక్త (U.S.A)<br>" " నవ్యశ్రీ (BNG) |

**RK. గోల్డ్ కవరింగ్ వర్క్స్**
మరియు కుటుంబ సభ్యులు
మచిలీపట్నం

| | |
|---|---|
| పెదపాటి చంద్రశేఖరం గారు<br>మరియు కుటుంబ సభ్యులు<br>గన్నవరం | ముండూరి జగన్నాధరావు గారు<br>మరియు కుటుంబ సభ్యులు<br>విజయవాడ |
| బందరు పట్టణ<br>విశ్వ బ్రాహ్మణ సంఘం | బందరు పట్టణ<br>స్వర్ణకార సంఘం |

# సిద్దార్ధ రెడ్డిని కలిసిన పేర్ని కిట్టు, వేముల కృష్ణ



**మచిలీపట్నం, కలంకౌంటర్** : వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన వేముల కృష్ణ బుధవారం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్ధ రెడ్డిని పేర్ని కిట్టు తో కలిసి విజయవాడ లో మర్యాద పూర్వకంగా కలిసిన దృశ్యం.

# జిల్లాలో తుఫాన్ పంట నష్టం పరిశీలించిన కేంద్ర బృందం

- పంట నష్టం కేంద్ర బృందానికి వివరించిన జాయింట్ కలెక్టర్







**కంకిపాడు,కలంకౌంటర్** : అంతర్ మంత్రిత్వ కేంద్ర బృందం ( ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం ) జాతీయ విపత్తు నిర్వహణ(ఎన్ ఐ డి ఎం)ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ ( న్యూఢిల్లీ )నేతృత్వంలో బృంద సభ్యులు మహేంద్ర చెందేలియా, ఏడి, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, రాకేష్ కుమార్, ఎస్.ఈ, కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ లతో కలిసి బుధవారం కృష్ణాజిల్లా కంకిపాడు రైతు భరోసా కేంద్రం- 2 లో జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు గావించిన ఛాయాచిత్ర ప్రదర్శన కేంద్ర బృందం పరిశీలించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో సుమారు 1,01,862 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లిందని, 913.62 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని వివరించారు. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి 312.23 కి.మీ. మేరకు 57 రహదారులు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 17.16 కి.మీ. మేరకు 6 రహదారులు దెబ్బతిన్నాయని జేసి కేంద్ర బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు, పామర్రు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి, కైలే అనిల్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాఘవరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి ఉయ్యూరు ఆర్డిఓ, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై ఇంచార్జ్ డి రాజు, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి భాస్కరరావు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఈ పంచాయతీరాజ్ విజయ కుమారి, స్థానిక ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన వెంకట్రావు



**విజయవాడ,కలంకౌంటర్** : గొర్రెలు మేకలు పెంపకం దారుల సహకార సంఘం జిల్లా బోర్డు ఎలక్షన్ కు మొదటిగా నామినేషన్ వేసిన బందరు మండలం ఆర్ గొల్లపాలెం సంఘం అధ్యక్షుడు చెందిన పల్లపాటి వెంకట్రావు (చిన్న బాబు)


ఓం

సహనమూర్తి, శాంతమూర్తి మాతృమూర్తికి మా కన్నీటితర్పణం



మా చిన్ననాటి స్నేహితుడు...
మనకు అత్యంత ఆప్తుడు, ఆత్మీయుడు
మీ.. మా.. మనందరి ఆపద్బాంధవుడు...
మన "శ్రీనివాసు" తల్లిగారైన
కీ॥శే॥ చిట్టూరి రామానుజమ్మ గారు
ఆకస్మిక మరణానికి చింతిస్తూ...
శోకతప్త హృదయాలతో స్పందిస్తూ...

కీ॥శే॥ చిట్టూరి రామానుజమ్మ గారు
W/o కీ॥శే॥ చిట్టూరి వాసుదేవరావు గారు
మచిలీపట్నం



ఓ తల్లి !

"ఆదిలక్ష్మి" వై "లింగమల్లు" వారి ఇంటిలో ఆడబిడ్డగా అవతరించి
"విజయలక్ష్మి" వై "చిట్టూరి" వారి ఇంటి "వాసుదేవరావు" గారిని వరించి
"సంతానలక్ష్మి" వై "పది మంది" బిడ్డలను లాలించి, పాలించి, పెంచి
"విద్యాలక్ష్మి" వై "బిడ్డలందరికి" చదువు, సంస్కారాలను నేర్పించి
"ధాన్యలక్ష్మి" వై "ఇంటిలో, వంటింటిలో" అన్నపూర్ణలా అందరి ఆకలిని తీర్చి, ఆదరించి
"ధనలక్ష్మి" వై "మెట్టినింటిలో" సౌభాగ్య, సిరి, సంపదలను సంతరించి
"ధైర్యలక్ష్మి" వై "భర్తకు, బిడ్డలకు" ఎల్లవేళలా, ఎన్నో విషయాలలో ధైర్యాన్ని అందించి
"గజలక్ష్మి" వై "జగమంత కష్టం" వచ్చి నీ భర్తను, నీ పెద్ద కుమారుడును హరించిన బాధను భరించి
"అష్టలక్ష్మి" వై "అన్ని పాత్రలను" సహనంతో, శాంతంతో ధరించి
కూతుళ్ళను, అల్లుళ్ళను, కొడుకులను, కోడళ్ళను, మనవళ్ళు, మనవరాళ్ళను, మునిమనవళ్ళు మనవరాళ్ళను, పుట్టినింటి బంధాలను, మెట్టినింటి బాంధవ్యాలను మెప్పించి, మురిపించి సమన్వాయం చేసి దివకేగిన ఓ తల్లి నీ కిదే మా శ్రద్ధాంజలి ఘటిస్తూ....

బొండాడ విక్రమ్‌శ్రీ & రామశ్రీ
మరియు కుటుంబ సభ్యులు
RK. గోల్డ్ కవరింగ్ వర్క్స్
మచిలీపట్నం

| | | |
|---|---|---|
| టి. అమర్‌నాథ్ & బ్రదర్స్<br>రామలక్ష్మణ క్లాత్ స్టోర్స్<br>మచిలీపట్నం | భట్రాజు బంగార్రాజు & బ్రదర్స్<br>మచిలీపట్నం | మురాల సత్యం<br>మచిలీపట్నం |

| | | | |
|---|---|---|---|
| మెట్ల భాస్కరరావు<br>మచిలీపట్నం | పబ్బిశెట్టి నారాయణ<br>మాచర్ల | అన్నవరపు రవి<br>హైదరాబాద్ | డి. రాజారావు<br>హైదరాబాద్ |
| బి.ఎం.వి. కుమార్<br>విజయవాడ | యం.శ్యామ్‌సన్<br>హైదరాబాద్ | డి. వి.వి. నాగేంద్ర<br>హైదరాబాద్ | డి. జగన్మోహనరావు<br>లెక్చరర్ : SVH ఇంజనీరింగ్ కాలేజీ<br>మచిలీపట్నం |
| మత్తి వెంకటేశ్వరరావు<br>SVH ఇంజనీరింగ్ కాలేజీ<br>మచిలీపట్నం | వి.వి. వెంకటేశ్వరరావు<br>విజయవాడ | 1981 - 82<br>10th Class Batch<br>Hindu High School | మాదీ - బందరే<br>గ్రూపు సభ్యులు |


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com